# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ సంపుటి : 1 సంచిక : 06 గురువారం 15- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3


## మహిళల పట్ల ప్రతి ఒక్కరిలోనూ గౌరవం పెరగాలి

- పని ప్రదేశాల్లో వారి రక్షణకు చర్యలు తీసుకుంటాం
- కోల్‌కతా ఘటన సమాజానికి తలవంపులు
- వైద్యుల ఆందోళనకు మద్దతు తెలిపిన మంత్రి సీతక్క



హైదరాబాద్,ఆగస్ట్14మన వెలుగు కోల్‌కతా హత్యాచార ఘటనకు నిరసనగా గాంధీ ఆస్పత్రిలో వైద్యులకు చేపట్టిన ఆందోళనకు మంత్రి సీతక్క సంఘీభావం ప్రకటించారు. ఓ రోగిని పరామర్శించేందుకు గాంధీ ఆసుపత్రికి వచ్చిన మంత్రి సీతక్క.. మహిళలపై అఘాయి త్యాలను నిలువరించాలని వ్యాఖ్యాని ంచారు. మహిళలు దేవతలతో సమానమని.. ఇప్పుడిప్పుడే మహిళలు బయ టకి వస్తున్నారని అన్నారు. ఇలాం టి ఘటనలు మహిళలను మళ్ళీ మధ్య యుగాలకు తీసుకువెళ్తున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో వైద్యు రాలిపై హత్యాచారం హేయమని.. వైద్యులకు అండగా మేము నిలబడ తామన్నారు. తరగతి గదుల నుంచి మహిళలను గౌరవించాలని

- మిగతా 2లో పేజిలో



# పెట్టుబడుల పర్యటన విజయవంతం

## కోకాపేటలో క్యాంపస్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

### విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల ఒప్పందాలు

### ఒప్పందంలో భాగంగానే కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు

హైదరాబాద్,ఆగస్ట్14 **మన వెలుగు**

పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన విజయవంతంగా సాగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. మేం కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం.. ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కాగ్నిజెంట్ కూడా ఫ్యూచర్ సిటీలో సంస్థను నెలకొల్పాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పని విధానం మారలేదు.. నా పోటీ ఏపీ, తమిళనాడుతో కాదు.. నా పోటీ ప్రపంచంతోనే అని సిఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ఫ్యూచర్ సిటీగా మారనుంది..అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ముఖచిత్రంలో నిలబెడతామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ లోని కోకాపేట్‌లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు. కాగ్నిజెంట్ కు మేం వంద శాతం సపోర్ట్

- మిగతా 2లో పేజిలో



## ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు

ఉగ్ర మూకల హెచ్చరికలతో అప్రమత్తం

అడుగడుగునా తనిఖీలు ముమ్మరం

# పలు దేశాల్లో ఆగస్ట్ 15ననే స్వాతంత్ర్య ఉత్సవాలు

14ననే పాక్ ఆవిర్భావం...స్వాతంత్ర్య దినోత్సవం

కొరియా దేశాల్లోనూ నేడే స్వాతంత్ర్య దినోత్సవం




## రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే కుట్ర

- శాంతిభద్రతలు విఫలం అయ్యాయనేలా హత్యలు
- హంతకులు ఎవరైనా వదిలి పెట్టబోం అన్న హోమంత్రి అనిత
- ఘటనా స్తలిని పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్




# నగరంలో నేరాలపై ఉక్కుపాదం

- డ్రగ్స్ నివారణకు ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ చోరీలపై నజర్
- పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్14 **మన వెలుగు** నగరంలో నేరాలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ చోరీలు, దొంగతనాలు సహా పలు నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉంటూ నిఘా పెట్టామని అన్నారు. డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి సారిం చామని అన్నారు. తాజాగా రాజేంద్ర నగర్‌లో ముగ్గురు డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసినట్లు సీపీ తెలిపారు.

నిందితుల నుంచి పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమా వేశం నిర్వహించి పలు నేరాలకు సంబంధించిన వివరాలను సీపీ శ్రీనివాస్ రెడ్డి వివరించారు

ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .'రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న డ్రగ్ పెడ్లర్ అనాస్ ఖాన్‌పై కొన్ని రోజులుగా నిఘా పెట్టాం. అనాజ్ ఖాన్, నైజీరియాకు చెందిన వ్యక్తి, మరో నిందితుడు రాజేంద్రనగర్



ప్రాంతంలో తరచూ ఒక చోట కలుస్తున్నారే సమాచారం అందింది.

ఈ మేరకు నార్కోటిక్ బ్యూరో బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ముగ్గు రిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.10కోట్ల విలువైన ఆరు రకాల డ్రగ్స్ సీజ్ చేశాం.




## గురుకుల హాస్టళ్ల సమస్యలపై దృష్టి

- అధికారులు తరచూ సందర్శించాల్సిందే

-మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ దుష్ప్రచారం సజ్జన్నార్

## ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి

పీడకలను మిగిల్చిన దేశ విభజన

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిని రాష్ట్రపతి

న్యూఢిల్లీ,ఆగస్ట్14
**మన వెలుగు**



దేశం కోసం త్యాగాలు చేసిన వారికి సెల్యూట్ చేస్తున్నానని భారత రాష్ట్రపది ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సందర్భంగా స్వాత ం త్ర్య సమరయోధుల త్యాగాల ను గుర్తు చేసుకున్నారు. పో రాటంలో పాల్గొన్న వారి కలలు సాకారం కావాలన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసా వాబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ను గుర్తు చేసుకున్నారు. స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె దేశ ప్రజలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 15 ఆగస్టు 2024

# ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

(మొదటి పేజి (తరువాయి)

అనంతరం మాట్లాడుతూ దేశం స్వాతంత్ర్యం÷-ర కోసం ప్రతి ఒక్క వర్గం పోరాటం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. రాజ్యాంగ విలువలతో భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు మానవ జాతి చూసిన అతిపెద్ద ఎన్నికల కసరత్తు అని పేర్కొన్నారు.

## మహిళల పట్ల ప్రతి ఒక్కరిలోనూ గౌరవం పెరగాలి

(మొదటి పేజి (తరువాయి)

నేర్పించాలన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ఉపేక్షించకూడదని వ్యాఖ్యానించారు. మహిళా రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని.. మహిళా భద్రతపై ప్రతి ఒక్కరి ఆలోచన మారాలని, అందుకోసం కృషి చేస్తామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే మహిళా భద్రతపై కూడా పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. కఠినమైన చట్టాలను అమలు చేయడంతో పాటు ఇలాంటివి జరగకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మహిళా భద్రతకు కృషి చేస్తామన్నారు. వైద్యుల భద్రత మనందరి బాధ్యత అంటూ మంత్రి తెలిపారు. బాధితుల కుటుంబాలకు అన్నిరకాలుగా న్యాయం జరగాలన్నారు. పని ప్రదేశాల్లో భద్రత చాలా ముఖ్యమని ఆమె వెల్లడించారు. అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. వైద్యులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ గాంధీ లో జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. కలకత్తాలో మెడికల్ విద్యార్థి మీద జరిగిన దాడికి కారణం అయిన నిందితులను కఠినంగా శిక్షించాలని.. ఘటనపై సీబీఐ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. .

## ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్14 దేశ రాజధాని ఢిల్లీలో భద్రతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రకోటపై నుంచి ప్రధాని జెండా ఎగురేసి ప్రసంగించనున్నారు. దీంతో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉగ్ర హెచ్చరికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ వచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలే మని, పంద్రాగస్టు వేడుకల సందర్భంగా భద్రత పటిష్టంగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదుల సంభాషణలను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బయటపడింది. ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతివాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్ర్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు కూడా భద్రతా వర్గాల చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపూర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి.

## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ దుష్ప్రచారం: సజ్జన్నార్

హైదరాబాద్,ఆగస్ట్14 రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ పరం చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా కొందరు చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి సంస్థ తీసుకొస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని
వెల్లడించింది. ఈ మేరకు సదరు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా సుధీర్ఘ పోస్టును పంచుకున్నారు.

## సరస్వతీ శారీ డిపో ఐపీఓకు 107.39 రెట్ల సబ్‌స్క్రిప్షన్




దిల్లీ: సరస్వతీ శారీ డిపో లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (%ఖూ%)కు అనూహ్య స్పందన లభించింది. బిడ్డింగ్ చివరిరోజు పూర్తయ్యే నాటికి మొత్తం 107.39 .ఐపీఓ కోసం 1,00,00,800 షేర్ల ను అందుబాటులో ఉంచగా.. 1,07,39,63,880 బిడ్లు దాఖల య్యాయి. సబ్‌స్క్రిప్షన్ ముగిసే సమయానికి నాన్ ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్లు 358.47 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ బయ్యర్లు విభాగంలో 64.12 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగంలో 61.59 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.సరస్వతీ శారీ డిపో లిమిటెడ్ ఐపీఓ షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.152- 160గా నిర్ణయించింది.

# పలు దేశాల్లో ఆగస్ట్ 15ననే స్వాతంత్ర్య ఉత్సవాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్14 భారతదేశం తెల్లదొరల పాలన నుండి విముక్తి పొందిన రోజు.. బానిసత్వం నుండి స్వేచ్ఛను సంపాదించుకున్న రోజూ ఆగస్టు 15. దేశం యావత్తు ఆగస్టు 15న దేశభక్తితో పులకరిస్తుంది. అదేరోజు దేశ విభజన కూడా జరిగింది. పాక్ పురుడు పోసుకుంది. 14ననే ఇష్టం వచ్చినట్లుగా గీసిన రేఖతో పాక్ ఏర్పడ్డది. అందులో భారత్‌లోని తూర్పు బెంగాల్ కూడా కలిసింది. తదనంతర పరిణామాల్ఓ తూర్పు బెంగాల్ కాస్తా బంగ్లాదేశ్‌గా అవతరించింది.

అయితే భారతదేశం మాత్రమే కాదు.. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం పొందిన ఇతర దేశాలు కూడా ఉన్నాయి. ఈ దేశాలలో ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుగుతాయి. దక్షిణ కొరియా 1945, ఆగస్టు 15న జపనీస్ పాలన నుండి విముక్తి పొందింది. స్వాతంత్య దినోత్సవ వేడుకను అక్కడ గ్వాంగ్‌బోక్‌జియోల్ అని అంటారు. అంటే కొత్త వెలుగు పునరిద్ధరణ పొందిన రోజు అని అర్థమట. ఈ రోజున దక్షిణ కొరియాలో కూడా వేడుకలు, కవాతులు , సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. అంటే మనకన్నా రెండేళ్ల ముందే స్వాతంత్ర్యం పొందింది. ఉత్తర కొరియా కూడా జపాన్ ఆక్రమణ నుండి స్వతంత్యాన్ని ఆగస్టు 15నే పొందింది. అక్కడ స్వాతంత్య దినోత్సవ వేడుకను చోగుఖేబాంగ్'యిల్ అని పిలుస్తారు. ఇక్కడ వేడుకలు రాష్ట్రవ్యవస్థీ కృతమైనవి. బహిరంగంగానే ఈవెంట్లు జరుగు తాయి. సైనిక కవాతులు, ప్రసంగాలు, దేశభక్తి కార్యక్రమాలు జరుగుతాయి. కొరియా కాస్తా ఉత్తర దక్షిణ కొరియాలుగా విడిపోయింది.

రిపబ్లిక్ ఆఫ్ కాంగో ఆగస్టు 15, 1960 న ఫ్రాన్స్ నుంచి సంపూర్ణ స్వాతంత్ర్యం పొందింది. ఇది ఫ్రెంచ్ పాలనలో పడిపోయి సరిగ్గా 80 సంవత్సరాలు. 1969 నుండి 1992 వరకు దేశం మార్క్సిస్ట్ లెనినిస్ట్ రాజ్యంగా ఉంది. ఆ తరువాత బహుళ పార్టీ ఎన్నగల నిర్వహణకు మారింది. కవాతులు, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలతో వేడుకలు జరుగుతాయి. ఆగస్టు 15 లిచెన్ స్టైయిన్ స్వాతంత్య దినోత్సవం కాదు. కానీ ఆ దేశపు జాతీయ దినాన్న ఆగస్టు 15న జరుపుకుంటారు. చాలా దేశాలలో జరుపుకునే అజంప్షన్ అనే మతపరమైన పండుగ సందర్భంగా ఆగస్టు 15ను సెలవు దినంగా జరుపుకుంటారు. దేశ సార్వభౌమాధికారం, గుర్తింపు కోసం అక్కడి యువరాజు ఉత్సవాల రూపంలో ఆగస్టు 15ను వేడుకగా నిర్వహిస్తారు.

ఆగస్టు 15, 1971 న యునైటెడ్ కింగ్డమ్ నుండి బహ్రెయిన్ స్వాతంత్ర్యాన్ని పొందింది. 1931లో చమురును కనుగొని చమురు
శుద్ధి కర్మాగారాన్ని స్థాపించిన మొదటి గల్ఫ్ దేశాలలో ఇది ఒకటి. అదే సంవత్సరం బ్రిటన్, ఒట్టోమన్ ప్రభుత్వాలు బహ్రెయిన్ స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ సంతకాలు చేసినా 1971 వరకు బ్రిటన్ పాలనలో కొనసాగింది. ఆ తరువాత బ్రిటన్ తో స్నేహ ఒప్పందం చేసుకుంది. బహ్రెయిన్ స్వాతంత్య దినోత్సవం ఆగస్టు 14 న పేర్కొన్నా అధికారికంగా ఆగస్టు 15 న నిర్వహిస్తారు.

# పెట్టుబడుల పర్యటన విజయవంతం

(మొదటి పేజి (తరువాయి)



చేస్తామన్నారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రతి రంగంలో హైదరాబాద్ రాణిస్తోంది.. తెలంగాణలో అత్యధి కంగా ఉద్యోగాలిచ్చిన రెండో సంస్థ కాగ్నిజెంట్ అన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చేందుకు ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. భద్రత, లాభం ఉంటుంది.. పెట్టబడులు పెట్టేవారిని మా ప్రభు త్వం రక్షణ ఇస్తుంది సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలావుంటే ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో మంచి వాతావరణంలో చర్చలు ఫలప్రదంగా జరిగాయని కొనియాడారు. ఫారిన్ టూర్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. 11 రోజుల తరువాత సిఎం హైద రాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్ర యం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో తెలంగా ణకు మంచి ఎంకరేజ్ మెంట్ ఉందని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారని, కాగ్నిజెంట్‌తో పాటు చాలు కంపెనీ లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందు కు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరి ంచారు. మూసీనది పునర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తాము ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా అభివృద్ధి కోసం పని చేస్తున్నామని, విదేశీ పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేలా చర్చలు జరిపామని, రాజకీయాలకు అతీతంగా విదేశాల్లో అందరినీ కలిశామని బాబు స్పష్టం చేశారు. ఐటి, ఇండస్ట్రీస్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీయులు ఉత్సాహం చూపిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యూచర్ సిటీ విషయంలో కూడా చాలా మంది ఆసక్తి చూపెట్టారని వెల్లడించారు. రాబోయే రెండు మూడేళ్లలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఈ రోజు ఈ అడుగులు వేసి చూపించామన్నారు.

## గురుకుల హాస్టళ్ల సమస్యలపై దృష్టి

సిద్దిపేట,ఆగస్ట్14: రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లాలో హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రతి జిల్లా కలెక్టరు, శాసనసభ్యులు, విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ఎ÷-లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోందని.. త్వరలోనే విద్యార్థులకు శుభవార్త చెప్తామని తెలిపారు.

## స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూతెలంగాణ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్

హైదరాబాద్: యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును ఇటీవల అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో న్యాయశాఖ గెజిట్ జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేట్‌లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. స్కిల్ యూనిర్సిటీలో 17 కోర్సుల్లో ఏటా 20వేల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ఏడాది ఆరు కోర్సులతో ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ యూనివర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి ఇటీవల అమెరికా పర్యటనలో తెలిపారు.

# విజయం వైఎస్సార్‌సీపీదే..

## విశాఖ ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం

అమరావతి: విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవమైంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కాగా, స్వతంత్ర అభ్యర్థి షఫీ తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది.కాగా, విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో రిట్నరింగ్ అధికారి ఎల్లుండి బొత్స పేరును అధికారికంగా ప్రకటించనున్నారు.ఇదిలా ఉండగా.. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరి నుంచి అధికార టీడీపీ తప్పుకుంది. బలం లేకపోవడం.. బలగానికీ ఇష్టంలేకపోవడంతో పోటీలో ఉంటే చిత్తుగా ఓడిపోవడం తప్పదని పార్టీ పెద్దలు గ్రహించారు. అయినా, కుతంత్రాలపై ఆశలు పెట్టుకున్నారు. చివరికి.. సామదానభేద దండోపాయాలను ఉపయోగించారు. డబ్బులతో అయినా ఓట్లు కొనాలని చివరి నిమిషం వరకూ చూశారు. కానీ, ఎమ్మెల్యేలు, ఎంపీల్లో కించిత్తైనా నమ్మకం లేకపోవడంతో కూటమి చేతులెత్తేసి తోకముడిచింది. దీంతో..



ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా వైఎస్సార్‌సీపీ కేడర్ చెక్కు చెదరకపోవడంతో ఆ పార్టీ ఖాతాలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ సీటు చేరింది. బొత్స విజయం లాంఛనంగా మారింది. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ఇది తొలిమెట్టుగా రాజకీయ పరిశీలకులు అభివర్ణిస్తున్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే కుట్ర

అమరావతి,ఆగస్ట్14 రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం అవుతుందని చూపించేందుకే రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. కర్నూలులో టీడీపీ నేత హత్య కేసులో నిందితులు ఎంతటి వారైన కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎస్పీతో రెండుసార్లు సమీక్షించానని.. అగంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు రాజకీయ హత్యలు జరిగితే అందులో ముగ్గురు టీడీపీ నాయకులు ప్రాణాలు కోల్పాయరని ఆవేదన వ్యక్తం చేశారు.. పెద్దల సభకు మచ్చ తెచ్చే విధంగా కొందరు ఎమ్మెల్సీలు ప్రవర్తన ఉంటుందని విమర్శించారు. డ్రైవర్ ను డోర్ డెలివరీ చేసిన వాళ్లు, ఫ్యామిలీ గొడవలతో రచ్చ చేసుకునేవాళ్లు ప్రజాప్రతినిధులు అంటే జనానికి ఎటువంటి సంకేతాలు ఇస్తున్నామో చెప్పాలి.. అటువంటి వ్యక్తులను సభకు పంపించిన పార్టీ ఆలోచన చేసుకోవాలి అంటూ హితవు పలికారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూర్ గ్రామంలో దారుణ హత్య జరిగింది.. హోసూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు హత్యకు గురయ్యారు. ఉదయం బహిర్భూమికి వెళ్లిన శ్రీనివాసులను దుండగులు ముందే పథకం ప్రకా రం కళ్ళలో కారం కొట్టి వేట కొడవళ్లతో అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈ ఘటనతో హోసూర గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 15 ఆగస్టు 2024

# వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఇరిగేషన్ డిఇ



నాగిరెడ్డిపేట్, ( మన వెలుగు ) ఆగస్టు 14 :
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్ వాడి గ్రామాలకు వెళ్లే మార్గంలో ఇరుకుగా ఉన్న పురాతన వంతెనతో అ గ్రామాల ప్రజలు ఎన్నో సంవత్సరాలనుండి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు ఇటీవలే ప్రజల అభిప్రాయం మెరకు ప్రభుత్వం అయొక్క వంతెన మరమ్మతులు ప్రారంభించింది పోచారం ప్రధాన కాలువ పై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులను బుధవారం ఇరిగేషన్ డిఇ వెంకటేశ్వర్లు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6.4 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు స్లాబ్ తో పాటు ఇరువైపులా గోడలను నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు పనులు నాణ్యతగా ఉండాలని నాణ్యతలో లోపం లేకుండా చూడాలని కాంట్రాక్టర్ మురళిగౌడ్ ను ఆదేశించారు అయనతో పాటు ఏఈ శ్రీకాంత్ ఉన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కంచే ప్రసాద్ జడ్జి ప్రసాద్



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 14 : మెట్ పల్లి న్యాయ వాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాల్గొన్న మేజిస్ట్రేట్ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ... న్యాయవా దులు న్యాయ మూర్తులు క్రికెట్ ఆడటం వల్ల సహృదయంతో సంబంధాలు ఏర్పడుతుందని మరియు క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగు తుందని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని తెలిపారు. విజేతగా మెజిస్ట్రేట్ ఎన్ అరుణ్ కుమార్, జట్టు గెలుపొందిందని రన్నర్ గా అధ్యక్షుడు లింబాద్రి జట్టు గెలుపొందినట్లు అధ్యక్షుడు లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ న్యాయవాదులు వెంకట నరసయ్య హరి భూషణ్ మహేష్ ఉజ్జల శ్రీనివాస్ రాజశేఖర్ గంగారాజం తుల రాజేందర్ సత్యం రాజు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలి



రాయికల్, ( మన వెలుగు ) ఆగస్టు 14 : మొక్కలు పెంచి భావితరాలకు ఆదర్శవంతంగా నిలవాలని జగిత్యాల ఎలక్ట్రికల్ డిఈ రాజరెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో లైన్ ఇన్స్పెక్టర్ గన్నే మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్స కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించడం మనందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. పర్యావరణం-ప్రగతిని సమన్వయం చేసుకొని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మొక్కలు పెంచడంతో వర్షాలు పరిశుభ్రత స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.అనంతరం గన్నే మల్లారెడ్డి చేస్తున్న సేవలను కొనియాడి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఏడీఈ హరీష్, రాయికల్ ఏఈ అర్జున్,లైన్ ఇన్స్పెక్టర్ గన్నే మల్లారెడ్డి, లైన్మెన్ గంగారెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్ నారాయణ, జూనియర్ లైన్మెన్లు ఎస్. శ్రీనివాస్,జె.శ్రీనివాస్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం

### – ఆదర్శంగా నిలిచిన జర్నలిస్ట్ రమాపతిరావు



రాయికల్, ( మన వెలుగు ) ఆగస్టు 14 :
జగిత్యాలలోని ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన పేషెంట్ కి అత్యవసరంగా చికిత్స నిమిత్తం ప్లేట్ లెట్స్ అవసరమని వైద్యుడు సూచించగా ఈ సమాచారం తెలుసుకున్న రామాజీపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు రమాపతిరావు స్పందించి జగిత్యాల లోని భారతి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి ప్లేట్లెట్స్ డొనేషన్ చేశారు.అత్యవసర సమయంలో పేషెంట్ ని ఆదుకున్న జర్నలిస్టు దుగ్యాల రమాపతిరావును పేషెంట్ కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు .

# 12వ రోజుకు చేరిన జర్నలిస్టుల నిరసన దీక్ష

### వంటావార్పుతో నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 14 :
జర్నలిస్టుల ఇళ్లస్థలాల సాధన కోసం గత 12 రోజులుగా చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలో భాగంగా బుధవారం దీక్ష స్థలంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులే స్వయంగా కూరగాయలు తరిగి వంటలు చేశారు. అనంతరం రోడ్డుపైనే భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కోసం గత 15 రోజులుగా వివిధ రూపాలలో నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వానికి, నాయకులకు చీమకుట్టినట్లయినా లేదని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అవి పరిష్కారమయ్యేలా కృషి చేసే జర్నలిస్టులకే సమస్యలు వస్తే వాటిని తీర్చడానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ముందుకు రావడం లేదని, తమ కలం, గళం ద్వారా ఎంతోమంది నాయకులను తయారు చేశామని అలాంటి నాయకులే జర్నలిస్టుల సేవలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోరికను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో తమ ఉద్యమాన్ని జిల్లా స్థాయికి విస్తరిస్తామని హెచ్చరించారు. జర్నలిస్టుల దీక్షలకు సారంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ జగదీష్, శ్రీనివాస్, తదితరులు సంఘీభావం తెలుపగా వంట వార్పు కార్యక్రమానికి గో సేన అసోసియేషన్ జిల్లా యూత్ అధ్యక్షులు కట్ట శివకుమార్ సహకరించారు.

చీనూర్ వాడి మార్గంలో 6.4 లక్షలతో వంతెన మరమ్మతులు

# సీనియర్ కెమెరామెన్ చంద్రశేఖర్ ఆకస్మిక మరణం తీరనిలోటు

### – ప్రగాఢ సంతాపం తెలిపిన TV-5 చైర్మెన్ బి.ఆర్ నాయుడు

### – యాజమాన్యం తరపున కెమెరామెన్ కుటుంబానికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా

స్టేట్ బ్యూరో, ( మన వెలుగు ) ఆగస్టు 14 :
సమాజహితమే ఊపిరిగా రాత్రింబవళ్ళు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న సమాఛార స్రవంతులు , శ్రేయస్కర భవిష్యత్ కు పునాదులు , ప్రజా గొంతుకతో ప్రశ్నించే అక్షర జ్యోతులు జర్నలిస్ట్ లని టివి5 చైర్మెన్ బిఆర్ నాయుడు అన్నారు.విధి నిర్వాహణలో ఆకస్మిక మరణానికి గురైన అనంతపురం జిల్లా వీడియో జర్నలిస్ట్ టివి5 కెమెరామెన్ చంద్రశేఖర్ కు ప్రగాఢ సంతాపం తెలిపారు.కెమెరామెన్ చంద్రశేఖర్ కుటుం బానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామ న్నారు.టివి5 యాజమాన్యం తరపున 5 లక్షలు తక్షణ సాయంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.జర్నలిస్ట్ చంద్రశేఖర్ కుటుంబ క్షేమాన్ని ఆలోచించి, తక్షణ సాయంగా 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టీవీ5 అధినేత బిఆర్ నాయుడు ఉధారతకు, కృత్ణతలు తెలియజేస్తూన్నమన్నారు.తమ దగ్గర పని చేస్తున్న జర్నలిస్టుల బ్రతుకులకు భరోసా కల్పిస్తూ విలువలతో కూడిన ఇలాంటి యాజమాన్యం వద్ద పని చేయడం గర్వంగా ఉంది.జర్నలిస్ట్ ల యోగక్షేమాలకు మొదట ప్రాధాన్యత ఇస్తూ, స్పూర్తి ప్రధాతగా నిలిచిన బిఆర్ నాయుడు గారిని ఆదర్శంగా తీసుకుని అన్ని మీడియా సంస్థలు, తమ సంస్థల పనిచేస్తున్న జర్నలిస్ట్ ల యోగ క్షేమాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు.చంద్రశేఖర్ కుటుంబానికి బాసటగా టీవీ5 యాజమాన్యం, 5 లక్షల రూపాయల ఆర్థిక సహా యాన్ని ప్రకటించిన యాజమాన్యం. గుండెపోటుతో హఠాన్మరణం చెందిన అనంతపూర్ టీవీ5 స్టాఫ్ కెమెరామెన్ చంద్రశేఖర్ కుటుంబానికి





అండగా నిలవాలని టీవీ5 యాజమాన్యం నిర్ణయిం చింది. సుదీర్ఘకాలం సంస్థకు సేవలు అందించిన చంద్రశేఖర్ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ యాజమాన్యం ప్రకటించింది. త్వరలోనే చంద్రశేఖర్ సతీమణికి ఈ సహాయాన్ని అందించనున్నామని తెలిపారు.

# శభాష్ మెట్ పల్లి పోలీస్

- మెట్ పల్లిలో బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం
- 16 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించిన పోలీసులు
- బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు
- నిందితుడి వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 14 :
జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో రెండేళ్ల బాలుడి కిడ్నాప్ కేసును 16 గంటల వ్యవధిలోనే మెట్ పల్లి పోలీసులు చెందించారు. మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని దుబ్బవాడలో నివసిస్తున్న లక్ష్మి రాజుల రెండు సంవత్సరాల కుమారుడు శివను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్నప్పటి నుండి కిడ్నాప్ కు గురైన బాలుడి కోసం 6 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. కాగా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామానికి చెందిన ఇస్లావత్ నగేష్ అనే యువకుడు మెట్ పల్లి పట్టణంలో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. సదరు యువకుడు జల్సాల కోసం అలవాటు పడి బాలుడిని కిడ్నాప్ చేసి 1లక్ష 50 వేల రూపాయలకు విక్రయించేందుకు ఒప్పందం చేసుకొని ఈ కిడ్నాప్ కు పాల్పడ్డట్లు తమ విచారణలో సదరు యువకుడు వెల్లడించాడని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

**బాలుడి కోసం 6 ప్రత్యేక పోలీస్ బృందాలు....**

ఈ కేసుని చెందించేందుకు మెట్ పల్లి డివిజన్ పోలీసులు 6 బృందలుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ లని పరిశీలిస్తూ నిందితుని ఆచూకీ కోసం వెతికి పట్టుకున్నట్లు,బాలుడి ఆచూకీల భ్యమైన అనంతరం బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.



మెట్ పల్లి డీఎస్పీ ఉమ మహేశ్వర్ నేతృత్వంలో 6 పోలీస్ బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ కేసును చేదించినట్లు ఆయన తెలిపారు. కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి, కోరుట్ల సీఐ సురేష్, సీసీఎస్ సీఐ లక్ష్మి నారాయణ, మెట్ పల్లి ఇబ్రహీంపట్నం, మల్లపూర్ ఎస్ఐలు చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

### తిరంగా యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సూర్యాపేట, ( మన వెలుగు ) : ఆగస్టు 14 : సూర్యాపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ నుండి నుండి కుడ కుడ రోడ్డు, కొత్త బస్టా%శీ%డ్, గాంధీ విగ్రహం, శంకర్ విలాస్ సెంటర్ నుండి రైతు బజార్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలు చేతబూని భరతమాత వేషధారణతో జాతీయ జెండా పట్టుకొని చైతన్య రథంపై నిలుచొని ఉన్న అమ్మాయితో మరియు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జాతీయ జెండాలు చేత బూని తిరంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని బాబు జగ్జీవన్ రావ్, మహాత్మా జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లా డుతూ....మువ్వెన్నెల జెండా మెరిసింది సూర్యాపేట లో తిరంగా మురిసింది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తీరంగ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలని ముఖ్య ఉద్దేశంతో ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భారతదేశ స్వాతంత్ర్యం గర్వం మరియు దీక్షిత్ భారత్ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు ....స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరూ తమ తమ ఇండ్లపై కార్యాల యాలపై గర్వంగా జాతీయ జెండాను ప్రదర్శించి ఒక పెద్ద పండగ లాగా జరుపుకోవాలని కోరారు..ముఖ్యంగా భారతీయులందరూ ఐక్యతతో, జాతీయ భావంతో ఉండి ఎందరో త్యాగాలు చేసిన ఈ స్వాతంత్రం ను కాపాడుకో వాలని అన్నారు.కొందరు కుట్రలతో కుతంత్రాలతో ఉగ్రవా దులు అరాచకాలు



విధ్వంసాలు చేసి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని దానిని దేశ ప్రజలంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ దేశ స్వాతంత్రం లో ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి పోరాటం చేసిన వారందరినీ స్మరించుకొని జాతీయ భావం పెంపొందించుకొని వారి మార్గంలో మనం ప్రయాణించి భారత్ పట్ల నిబద్ధతతో ఉండి మన దేశాన్ని రక్షించుకోవాలని కోరారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 15 ఆగస్టు 2024

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించచాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులందరూ సమయపాలన పాటించాలని, ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ లో పతాకా విష్కరణ జరుగుతుందని, అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జెండా ఎగురవేస్తారని పేర్కొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో అంబు లెన్స్, మెడికల్ ఆఫీసర్లు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అవసరమైన ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ తో అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ కు ఎటువంటి అంతరాయం కలుగ కుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సీట్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పలు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# 12వ రోజుకు చేరిన జర్నలిస్టుల నిరసన దీక్ష

## వంటావార్పుతో నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 14 : జర్నలిస్టుల ఇళ్లస్థలాల సాధన కోసం గత 12 రోజులుగా చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలో భాగంగా బుధవారం దీక్ష స్థలంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులే స్వయంగా కూరగాయలు తరిగి వంటలు చేశారు. అనంతరం రోడ్డుపైనే భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కోసం గత 15 రోజులుగా వివిధ రూపాలలో నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వానికి, నాయకులకు చీమకుట్టినట్లయినా లేదని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అవి పరిష్కారమయ్యేలా కృషి చేసే జర్నలిస్టులకే సమస్యలు వస్తే వాటిని తీర్చడానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ముందుకు రావడం లేదని, తమ కలం, గళం ద్వారా ఎంతోమంది నాయకులను తయారు చేశామని అలాంటి నాయకులే జర్నలిస్టుల సేవలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోరికను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో తమ ఉద్యమాన్ని జిల్లా స్థాయికి విస్తరిస్థామని హెచ్చరించారు. జర్నలిస్టుల దీక్షలకు సారంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ జగదీష్, శ్రీనివాస్, తదితరులు సంఘీభావం తెలుపగా వంట వార్పు కార్యక్రమానికి గో సేన అసోసియేషన్ జిల్లా యూత్ అధ్యక్షులు కట్ట శివకుమార్ సహకరించారు.

# సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 14 : జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణంతో పాటు అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల విలువగల చెక్కులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ.ఎమ్.సి ఛైర్మెన్ దామోదర్ రావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,ప్రజాప్రతినిదులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్, (మన వెలుగు) ఆగస్టు 14 : రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రాజుకుమార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం పరామర్శిం చారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి ,

గంగారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,యూత్ నాయకులు మైపాల్,వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.




# స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తి అల్లు అర్జున్

## ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బన్నీ వాసు భావోద్వేగం

స్నేహితుడికి అవసరం ఉందంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా అల్లు అర్జున్ అండగా ఉంటారని నిర్మాత బన్నీ వాసు అన్నారు. 'ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లు అర్జున్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నాకు కష్టం వచ్చిందంటే ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ మందుంటారు. వాళ్లలో ఒకరు మా అమ్మ అయితే.. రెండో వ్యక్తి నా స్నేహితుడు అల్లు అర్జున్. 'ఆయ్' సినిమా ప్రచారం సరిగ్గా జరగడంలేదని.. బన్నీని పోస్ట్ పెట్టమని అడగాలని మా టీమ్ వాళ్లు కోరారు. కానీ, నేను ఆయన్ను అడగలేదు. నేను సమాచారం ఇవ్వకుండానే ఆయనే తన ఎక్స్‌లో ఈ చిత్రం గురించి పోస్ట్ చేశారు. నాకు అవసరం ఉన్న ప్రతిసారి ఆయన ముందుండి నడిపిస్తారు. ఒక స్నేహితుడికి కష్టమొస్తే.. తనకు ఎలా సపోర్ట్ చేయాలని తెలిసిన ఏకైక వ్యక్తి నా దృష్టిలో అల్లు అర్జునే. 20 ఏళ్ల క్రితం నేను గీతా ఆర్ట్స్ నుంచి వెళ్లిపోవాల్సిన సంఘటన ఎదురైంది. ఆరోజు బన్నీ నాకు సపోర్ట్ చేయడం కోసం వాళ్ల నాన్నను కూడా ఎదిరించారు. అప్పుడు ఆయన సపోర్ట్ చేయకపోతే ఈరోజు నేను ఈ స్థానంలో ఉండేవాడిని కాదు. తన స్నేహితుల్లో ఎవరికి అవసరం వచ్చినా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా బన్నీ సపోర్ట్ చేస్తాడు. మంచి వ్యక్తి' అంటూ తమ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'సినిమాలకు సంబంధించిన విషయాలను సినిమా వరకు మాత్రమే ఆలోచించగల హీరో ఎన్టీఆర్. 'ఆయ్' ట్రైలర్‌ను పిఠాపురంలో చేయాలని నాకు అనిపించినప్పుడు ఎన్టీఆర్‌కు ఈ సమాచారాన్ని అందించాం. నిర్మాతకు ఉపయోగ పడుతుందంటే మిగతా విషయాలేవీ పట్టించుకోవద్దు అని చెప్పారు. ఈ విషయంలో ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. నేను మొదటి నుంచి పవన్ కల్యాణ్ అభిమానిని. ఈరోజు ఆయనతో పాటు పొలిటికల్ జర్నీలో ఉంటున్నానంటే నా అదృష్టమని చెప్పాలి' అంటూ బన్నీ వాసు భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ బావ మరిది నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్' ... మేం ఫ్రెండ్సండి అనేది ఉపశీర్షిక. నయన్ సారిక హీరోయిన్. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.






